# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శనివారం 13 జులై 2024 , పేజీలు 08


జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణ కోసం

## ప్రత్యేక టీంల ఏర్పాటు

**- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 12జూలై సూర్య మేజర్ న్యూస్**



జిల్లాలో పెరుగుతున్న రద్దీ దృష్ట్యా ఆసిఫాబాద్ కాగజినగర్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు జిల్లాలో పదిమంది పోలీస్ సిబ్బంది చొప్పున రెండు టీంలను ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు ప్రత్యేక టీములు అసిఫాబాద్ టౌన్ కాగజ్నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తాయని తెలియజేశారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ యాక్సిడెంట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ ప్రత్యేక టీమ్ల ద్వారా ప్రతిరోజు వెహికల్ చెకింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,జులై12, సూర్య మేజర్ న్యూస్ :**

అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, రోడ్లు-భవనాల శాఖ ఈ.ఈ. తో కలిసి మండల విద్యాధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో పాఠశాలల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాల్లో అభివృద్ధి పనులను చేపట్టిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలల్లో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, అవసరం మేరకు అదనపు తరగతి గదులతో పాటు బాలికలకు ప్రత్యేక మూత్రశాలలు ఏర్పాటు చేయాలని, పెయింటింగ్ ఇతరత్రా మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి, ఇంజనీరింగ్ అధికారి, పంచాయతీ అధికారులు సమన్వయంతో పని చేసి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో విద్యాశాఖ పరిధిలోని 479 పాఠశాలల్లో చేపట్టిన పనులను వేగవంతం చేసి వారం లోగా పూర్తి చేయాలని, మిగిలిన బిల్లులు పనులు పూర్తయిన వెంటనే చెల్లించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కేటగిరీలకు కేటాయించిన బిల్లులను వాటికి మాత్రమే వినియోగించాలని, అభివృద్ధి పనులు జరుగుతున్న పాఠశాలలను అధికారులు పర్యవేక్షిస్తూ పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రివమ్స్‌లో మహిళా శక్తి పథకం ద్వారా ఏర్పాటు చేసే

## క్యాంటీన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాదు,జులై12,సూర్య మేజర్ న్యూస్**

హిళా శక్తి పథకం కింద మహిళా శక్తి క్యాంటీన్ రిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం కొరకు స్థలాన్ని శుక్రవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా పరిశీలించి, డిఆర్‌డిఓ. ఆద్వర్యంలో ప్రణాళిక తయారుచేయడం జరిగిందనీ, దీనికి సంబంధించి బ్యాంక్ ద్వారా ఋణం మంజూరు అయిందని, ఫర్నీచర్ కూడా రెడీగా ఉందని అన్నారు. ఈ క్యాంటీన్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి త్వరలో రానున్నారని క్యాంటిన్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లూ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.సదరం క్యాంప్‌ను సందర్శించి ఏవైతే వెయిటింగ్ లిస్టులో ఉన్నాయో ఆ లిస్ట్ కూడా నెలనెలా వారిగా వెయిటింగ్ లిస్టు ఉంచకుండా సదరం క్యాంప్ ద్వారా సదరం సర్టిఫికెట్ ఇవ్వాలని అన్నారు.ప్రభుత్వం ఆదేశాలమేరకు మూడు రోజుల్లో సదరం క్యాంపు అందజేయాలనీ, సదరం సర్టిఫికెట్ వచ్చిన తర్వాత వాళ్లకి పింఛన్ రావడానికి ఆస్కారం ఉంటదని, ముఖ్యంగా ఇక్కడ మెడిసన్ అందుబాటులో ఉండాలనీ, వీటితోపాటు ఇక్కడ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కూడా అందుబాటులో ఉందని తెలిపారు. ఫ్రైడే డ్రై డే సందర్భంగా శుక్రవారం మహాలక్ష్మి వాడలోని మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని, డెంగ్యూ వ్యాధి నివారణ చర్యలు పై ర్యాలీలో పాల్గొని, ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.డెంగ్యూ నివారణ కు సంబంధించి ఎక్కడ కూడా మురికి నీరు ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని,అలాగే పగిలిపోయిన కుండలు, పెంకులు గానీ, కొబ్బరి బోండాలు గాని ఎక్కడైనా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని, అలాగే ప్రతి శుక్రవారం పూల కుండీలు శుభ్రం చేసుకోవాలనీ నీరు నిలువ ఉండకుండా, దోమలు రాకుండా జాగ్రత్త పడాలనీ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ , జిల్లా వైద్యాధికారి, డివైఎస్ఓ. తదితరులు ఉన్నారు.



ధరణి దరఖాస్తులను

## త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,జులై12, సూర్య మేజర్ న్యూస్ :**

ధరణితో పాటు వివిధ సమస్యల పరిష్కారం కొరకు ప్రజలకు అందించే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు



తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములుతో కలిసి రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్లో వివిధ భూ సమస్యలపై అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, రెవెన్యూ డివిజన్ పరిధిలోని సమస్యలతో పాటు కోర్టులో పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేసేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజస్వ మండల అధికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 13 జులై 2024

# భవిష్యత్తు తరాల కోసం మొక్కలు నాటాలి

**- నాటిన మొక్కలను సంరక్షించాలి**
**- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**సారంగాపూర్ జూలై 12. సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ భవిష్యత్తుకు మొక్కలు నాటాలని నాటిన మొక్కలను పరిరక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. శుక్రవారం మండలంలో మెగా ప్లాంటేషన్ డే సందర్భంగా మండలంలో 40450 మొక్కలు ఒకే రోజు నాటారు ఇందులో భాగంగా చించోలి(బి) గ్రామం లో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఎంపిడిఓ లక్ష్మీ కాంతారావు, ఎంపిఓ తిరుపతి రెడ్డి ప్లాంటేషన్ మేనేజర్ ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి సురేష్, ఎపిఒ లక్ష్మారెడ్డి, ఇసి సాగర్, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, ఎఫ్ఎ నసీమ బేగం, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

**- వాహనాల పత్రాలను వాహనంతో పాటు ఉంచుకోవాలి - రాష్ డ్రైవింగ్ చేస్తే కఠినమైన చర్యలే**
**- పోలీసుల కార్డాన్ సర్చ్ - సీఐ అల్లం నరేందర్**



**లక్షెటిపేట,సూర్య మేజర్ న్యూస్**

యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్ పేర్కొన్నారు. శుక్రవారం లక్షెట్టిపేట పట్టణంలోని గోదావరిరోడ్డులోని వీకర్ సేక్షన్ కాలనిలో పోలీసుల కార్డాన్ సర్చ్ నిర్వహించారు. ఈసర్చ్ లో సుమారు 30బైకులు, 2ఆటోలను స్వాధీనం చేసుకొని విచారణ చెపట్టారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ.. కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా కార్డాన్ సర్చ్ నిర్వహిచడం జరుగుతుందన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకూడదని, వాటికి బానికై జీవితాన్ని నాశనం



చేసుకోకూడదన్నారు. కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి వాహన దారుడు వాహనాల పత్రాలను వాహనంతోపాటు ఉంచుకోవాలన్నారు. రాష్ డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవన్నారు. గంజాయి, డ్రగ్స్ లాంటివి అమ్మితే చాలా పెద్ద నేరమని వాటి జోలికి పోయి కేసుల్లో ఇరుక్కోకుడదని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, రెండో ఎస్సై తానాజీ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



**కేంద్రం ఉదారంగా సింగరేణికి**

## బొగ్గు గనులను కేటాయించాలి

**- ఏఐటీయూసీ నాయకులు**

**మందమర్రి టౌన్, జులై 11, సూర్య మేజర్ న్యూస్.**



సింగరేణి బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం ఉదారంగా కేటాయించాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాధుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. గురువారం మందమర్రి ఏరియాలో కేకే 5 గనిపై గని ఇంచార్జ్ కంది శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జూలై 7 నుండి 13 వరకు పోరాటాలు చేస్తున్నామని, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేసే పోరాటాలకు కార్మికులందరూ కలిసి రావాలని, కార్మిక ఐక్య పోరాటాలతోనే సింగరేణి పరిరక్షించుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి సింగరేణి బొగ్గు గనులు కేటాయించాలని, లేనిపక్షంలో మరో సకలజనుల సమ్మెకు సైతం కార్మికుల సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అదే విధంగా సింగరేణి యాజమాన్యం కార్మికులను భయభ్రాంతులకు గురిచేయడానికి ఎల్లో కార్డు, రెడ్ కార్డ్ విధానాన్ని ప్రవేశపెట్టిందని, ఇది కార్మిక హక్కులకు భంగం కలిగించే విధానమని, వెంటనే ఈ విధానాన్ని యాజమాన్యం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, ఉపాధ్యక్షుడు గోవిందుల రమేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి జరుపుల ప్రేమ్ లాల్, నాయకులు మేకల సంతోష్, బానోతు నాగేశ్వర్ నాయక్, సట్ట కొండయ్య, గుమ్మడి సంపత్, గాజె హేమచందర్, పంగ చంద్రశేఖర్, గడ్డం సంపత్, గోత్తగిరి ప్రసాద్, సాధుల సంపత్, సాంబ శ్రీకాంత్, ధరావత్ రాజ్ కుమార్, గుగ్గులోత్ రాంబాబు, ఊరుగొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మానవ మనుగడకు చెట్లే జీవనాధారం

**-ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**జైనూర్ జులై12 సూర్య మేజర్ న్యూస్**

మనుగడకు చెట్లే జీవనాధారమని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఉట్నూరు మండల కేంద్రంలోని కేబి కాంప్లెక్స్ లో గల తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ బాలికల కళాశాలలో వన మహొత్సవ కార్యక్రమంలో భాగంగా అధికారులు,విద్యార్థులు, మండల నాయకులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెట్లతోనే మానవ జీవనం ముడిపడి ఉందని, ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనాన్ని పెంపొందించేందుకు వన మహొత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రపంచంలో వాయు కాలుష్యం, జల కాలుష్యం, భూకాలుష్యం జరగడానికి మనిషే కారణమని,తన స్వంత స్వలాభం కోసం చెట్లు నరికి వేస్తున్నాడని అన్నారు. కావున యేథేచ్ఛగా చెట్లను నరకకూడదని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని పేర్కొన్నారు. విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాకూడదని చదువును మధ్యలో ఆపకూడదని విద్యార్థులకు సూచించారు. పట్టుదల,కసితో చదివితే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. గొప్ప లక్ష్యాలను పెట్టుకోని ఇంజనీర్లు,శాస్త్రవేత్తలు, డాక్టర్లు,పోలీసులు,రాజకీయ నాయకులు కావాలని అన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రవేటు రంగాలలో రాణించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, త్వరలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించి, వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మస్కాపూర్ పాఠశాలలో వనమహొత్సవం పాల్గొన్న**

## రిటైర్డ్ హెచ్ఎం నరేందర్ రెడ్డి

**ఖానాపూర్ టౌన్ జూలై 12 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో వనమహొత్సవం కార్యక్రమంను ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్, ఉపాధ్యాయులు తొంటి శంకర్, కుర్ర శేఖర్, జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య, షేక్ ఇమ్రాన్, దీప్తి తదితరులు పాల్గొన్నారు.



## సిడబ్ల్యూస్ సంస్థ ఆధ్వర్యంలో మహిళా రైతులకు కందులు పెసర్ల విత్తనాల పంపిణీ

**జైనూర్ ,జులై12, సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ మండల పరిధిలోని ఉషేగావ్ గ్రామపంచాయతీ యందు



సి డబ్ల్యూ స్ సంస్థ ఆధ్వర్యంలో మహిళా రైతులకు కందులు ,పెసర్లు విత్తనాల పంపిణీ చేయడం జరిగింది. సి డబ్ల్యూ స్ గత సంవత్సరం నుండి ఉషేగావ్ గ్రామపంచాయతీలో మహిళా రైతులకు సుస్థిర వ్యవసాయం పై శిక్షణ ఇస్తూ వారు సుస్థిర వ్యవసాయం చేయడం కోసం ఉచితంగా విత్తనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ స్ సంస్థ డైరెక్టర్ పి లక్ష్మీనారాయణ



మాట్లాడుతూ మహిళలు మహిళా సంఘాలలో పొదుపు చేస్తూ ఐక్యంగా ఉంటు సుస్థిర వ్యవసాయ పద్ధతులను ఉపయోగించి వ్యవసాయ పెట్టుబడి ఖర్చులను తగ్గించుకుంటూ మంచి ఆదాయం పొందాలని మరియు పోషకాహారం కూడా పొందాలని తెలియజేశారు. జీపి కార్యదర్శి జ్ .పెంటూ మాట్లాడుతూ మన గ్రామంలో ఉన్న అటవీ హక్కుల కమిటీ ప్రతి నెల సమావేశమై వారి హక్కులు మరియు బాధ్యతల పై పూర్తి అవగాహన పొంది ,వారి సమావేశాలలో గుర్తించిన సమస్యలను నా దృష్టికి తీసుకొస్తే ఉన్నత అధికారులకు తెలియజేస్తని వారి పరిష్కారాలను చూస్తానని తీయజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్ ఆర్ సి కమిటీ సభ్యులు గెడాం గౌరుబాయి, పెందుర్ యశోద బాయి,సి డబ్ల్యూ కమ్యూనిటీ మోబిలైజర్ శ్యామల అశోక్, జైనూర్ మండల కో - ఆర్డినేటర్ హస్నతే డిగాంబర్, సి డబ్ల్యూ స్ వాలంటీర్లు దివ్యజ్యోతి,మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## 75వ వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలను నాటిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్ టౌన్ ,జులై 12 ,సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణంలోని గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 75వ వన మహోత్సవం కార్యక్రమంలో మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు, అధికారులతో కలసి ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మొక్కలు నాటినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో, అధికారులు కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటి అవి పెరిగి పెద్దయేంతవరకు వాటిని పెంచి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్స్ నాయకులు నాయిని సంతోష్, పరిమి సురేష్,అమానుల్ల ఖాన్, అంకం రాజేందర్ , షబ్బీర్ పాషా,మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఎంపీడీవో, సిడిపిఓ,మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తిర్యాణి మండల సమస్యలు పరిష్కరించాలని గాంధీ వేషధారణలో నిరసన తెలిపిన ఆదివాసి నాయకుడు ధర్ము

**తిర్యాణి,జులై 12, సూర్య మేజర్ న్యూస్:**

తిర్యాని మండల కేంద్రంలోని కొమరం భీం చౌరస్తాలో ఆదివాసి నాయకుడు పెందుర్ ధర్ము శుక్రవారం మండలంలోని మంగి,రోంపల్లి,తిర్యాణి నుండి డ్రైన్ క్లైన్, రోడ్ల సమస్యలతో పాటు మండలంలో పోడు భూముల సమస్యలు నివరిష్కరించాలని. శాంతియుత పద్ధతిలో మహాత్మా గాంధీ వేషధారణ,తో నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది రోజుల క్రితం జిల్లా కలెక్టర్ కు మండల కేంద్రంలోకి వచ్చినప్పుడు ప్రధాన సమస్యలు అయినటువంటి రోడ్డు సమస్యను, పోడు భూముల



సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ఇంతవరకు ఏలాంటి చర్యలు చేపట్టకపోవడంతో శాంతియుత నిరసన ను తెలియజేస్తున్న మనీ ధర్ము తెలిపారు.ధర్ము చేస్తున్న శాంతియుత నిరసన దీక్షకు పలువురు మద్దతు పలికారు.

## న్యాయవాద రక్షణ చట్టం అమలు చేయాలి

**- ఖానాపూర్ బార్ అసోసియేషన్ సభ్యులు**



**ఖానాపూర్, జులై 12, సూర్య మేజర్ న్యూస్ :**

సిద్దిపేట న్యాయవాది రవి కుమార్ పై జరిగిన పోలీసుల దాడికి నిరసనగా ఖానాపూర్ పట్టణములో న్యాయవాదులు శుక్రవారం విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి దాడులు మంచిది కాదన్నారు. ప్రభుత్వం వెంటనే న్యాయవాద రక్షణ చట్టం అమలు చేయాలని కోరారు. ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంత్రరాజం సురేష్, ప్రధాన కార్యదర్శి నేరేళ్ల సత్యనారాయణ, బక్కశెట్టి కిషోర్, వెంకట మహేంద్ర, కిషోర్ నాయక్, కమలాకర్, రాజలింగం, షేక్అంజర్, శివకుమార్, రవి కుమార్, షబ్బీర్ పాషా, సలీం ఖాన్, సిలివేరి వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ట్రాలీలో తరలిస్తున్న 12 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

**జన్నారం, జులై 12 ,సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం మురిమడుగు గ్రామ సమీపంలో గురువారం రాత్రి అక్రమంగా ఆటో ట్రాలీలో తరలిస్తున్న 12 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకోవడం జరిగిందని స్థానిక ఎస్సై గుండేటి రాజవర్ధన్ తెలిపారు. కొమ్ముగూడెం నుంచి ఆటో ట్రాలీ లో తరలిస్తుండగా స్థానికులు పట్టుకొని తమకు ఫోన్లో సమాచారం ఇవ్వగా తమ సిబ్బంది వెళ్లగా తమ సిబ్బంది చూసిన ట్రాలీ డ్రైవర్ పరార్ కాగా ఆ వాహనాన్ని ఇతర వాహనం సహాయంతో స్టేషన్కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ బియ్యం ఇంద్రవెల్లి మండలానికి తరలిస్తున్నట్టు తెలిసిందని ఎస్ఐ రాజవర్ధన్ తెలిపారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ఖాయం

**- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి వెంకటేష్**




**బెల్లంపల్లి, జులై 12, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐ(యు) పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలోఎంసిపిఐ(యు) పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లాసహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రక్షణ,స్వేచ్ఛ కరువైందని, ఉదాహరణకు గతంలో నాలుగు చోట్ల ఒకేరోజు బహిరంగంగా హత్యలు జరిగాయని, ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులు సామరస్యంగా నిరసన తెలియజేస్తావుంటే, ఆ న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టులపై అధికారం చేతిలో ఉందన్న అహంకారంతో వారిపై పోలీసులతో పాశవికంగా దాడి చేయించడం ఇది హేయమైన చర్య అని,సిద్దిపేటలో ఒక లాయర్ పై దాడి చాలా సిగ్గు చేటని, వెలుగులోకి రాని సంఘటనలు ఇంకెన్నో ఉన్నాయని నిరుద్యోగుల, జర్నలిస్టుల,లాయర్లు, అన్ని వర్గాల ప్రజలు మార్పు రావాలని కోరి తెచ్చుకున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో లాఠీ చార్జీలు, దాడులు, ఆత్మహత్యలు ఎక్కువయ్యాయని,భావ స్వేచ్ఛ, వాక్కు స్వేచ్ఛకు భంగం వాటిల్లిందని, నిర్బంధం పెరిగిందని,ఇలాంటి ఒంటెద్దు పోకడలతో గత ప్రభుత్వాలు కూలిపోయాయని,10ఏండ్లు ప్రతిపక్ష పాత్ర పోషించి అధికారం రాగానే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం ప్రభుత్వ పతనానికి వారికి వారే గోతి తవ్వకుంటున్నారని, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన ప్రభుత్వాలు కూలిపోయాయని,ఈ ప్రభుత్వం కూడా కూలడం ఖాయమని,వెంటనే బేషరతుగా బహిరంగంగా నిరుద్యోగులకు, జర్నలిస్టులకు,లాయర్ల కు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరెపల్లి రమేష్, సతీష్, సురేష్,చరణ్,మహేష్,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిలోంకలో చిరుత పులి కళేబారం కలకలం

**జన్నారం, జులై 12 ,సూర్య మేజర్ న్యూస్ :**

కవ్వాల్ టైగర్ జోన్ తాళ్లపేట రేంజ్ పరిధిలోని తాటి లంక అడవిలో చిరుత పులి కళేబారం కలకలం రేపింది. శుక్రవారం ఉదయం కట్టెల కోసం వెళ్లిన పలువురు వ్యక్తులకు కళేబారం కనిపించిందని ఈ విషయం దావణంలో జన్నారం మండలంలో ముమ్మరంగా ప్రచారం జరిగింది. సుమారు వారం రోజుల క్రితమే చిరుత పులి అనారోగ్యంతో మృతి చెంది ఉంటుందని చూసినవారు చెబుతుంటే అటవి సిబ్బంది మాత్రం చిరుత పులి కళేబారమే లేదని కావాలని కొందరు ప్రచారం చేస్తున్నారని కొట్టి పారేస్తున్నారు. కొందరు సిబ్బంది మాత్రం కళేబారం కనిపించింది నిజమేనని చెబుతుండడాన్ని బట్టి చూస్తే రకరకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయం గురించి తాళ్లపేట రేంజ్ ఆఫీసర్ సుష్మారావును ఫోన్లో సంప్రదించగా అలాంటిదేమీ లేదని తెలిపారు.

## బదిలీ పై వెళుతున్న బ్యాంకు మేనేజర్ కు సన్మానం

**సారంగాపూర్ జులై 12 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలం జాం గ్రామ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాకేష్ రెడ్డి హైదరాబాద్ లోని శంషాబాద్ బ్యాంకు కు బదిలీ పై వెళ్లిన సందర్భంగానిస్వార్థంగా, నిజాయితీగా, సేవలు అందించిన రాకేష్ రెడ్డికి బోరిగాం రైతులు మండల కాంగ్రెస్ నాయకులు ఆయనను శాలువతో ఘనంగా సన్మానించి, శు భాకాంక్షలు తెలుపుతూ, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు ముత్యం రెడ్డి, పోతారెడ్డి, కరుణ కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సూర్య



విద్య బోధన చేసి ప్రతి విద్యార్థి పై

# ప్రత్యేక దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులకు అర్థమయ్యే తరహాలో విద్యా బోధన చేసి,ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని పోతపల్లి,లక్ష్మీపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక



పాఠశాలలను,అంగన్వాడీ కేంద్రాలను,గ్రామ పంచాయతీ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్ లను,హాజరు రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా విద్యార్థులకు అందించే తాగునీరు,ఆహార విషయాలపై శ్రద్ధ చూపాలన్నారు.బడి బయట పిల్లలు, బడి మానేసిన పిల్లలు, బాల కార్మికులను గుర్తించి చదువు ఆవశ్యకతను వారి తల్లిదండ్రులకు తెలియజేసి బడిలో చేర్పించాలని సూచించారు.అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని, ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సౌకర్యాలపై ఆరా తీసి పలు సూచనలు చేశారు.ఆయన వెంట స్థానిక తహసీల్దార్ రాఘవేంద్రరావు,ఎంపీడీవో సరోజ,ఎంపీవో అజ్మత్ అలీ,ఏపీవో రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మందమర్రి ఫోటో భవన్ ప్రథమ వార్షికోత్సవం వేడుకలకు హాజరైన ఎంపి, ఎమ్మెల్యే

**మందమర్రి టౌన్, జులై 12, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లాలోనే మొట్ట మొదటిగా మందమర్రిలో ఏర్పాటు చేసుకున్న ఫోటో భవన్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా స్థానిక చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,భాగ్యలక్ష్మిలు పాల్గొని ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ఊహకందని ప్రకృతి అందాలను కళ్ళకు కట్టినట్లుగా చూపించే సత్తా ఒక ఫోటో &వీడియో గ్రాఫర్లతోనే సాధ్యమని, వారికి సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, ఫోటో & వీడియో గ్రాఫర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఎంపి వంశీకృష్ణ లకు జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఫోటో వీడియో గ్రాఫర్స్ జిల్లా, మండలాల యూనియన్ సభ్యులు, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్,కోశాధికారి బద్రి సతీష్,వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి అప్పాస్ రాము, జిల్లా అధ్యక్షులు నల్ల సతీష్ ,శ్రీపతి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోతర వెని తిరుపతి, కార్యదర్శి పసుల రవి, కృష్ణ, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రమేష్, ఆర్ సుజిత్, నక్క పవన్, అనిధర్ రెడ్డి, ప్రచార కార్యదర్శులు జూపాక సది, కందుకూరి శ్రీకాంత్, కేశవేని హరికృష్ణ, సురేందర్,మందమర్రి పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పర్సనల్ విభాగ అధికారులతో

# జీఎం సమీక్ష సమావేశం

**శ్రీరాంపూర్, జులై 12, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ సింగరేణి జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏరియా పర్సనల్ విభాగ అధికారులు, పి ఓ ఏ ల తో ఏరియా జీఎం బి సంజీవరెడ్డి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఇప్పటి వరకు శ్రీరాంపూర్ ఏరియాలో ఆధార్ పాన్ కార్డు లింక్ చేసుకొని ఉద్యోగులకు అవగాహన కల్పించాలని, అలాగే ఉద్యోగుల



వారి కుటుంబ సభ్యుల వివరాలను ఫ్యామిలీ ఫోటోలను వీలైనంత త్వరగా అనుసంధనము చేసుకోవాలని, సింగరేణి యాజమాన్యం హెచ్డిఎఫ్సి బ్యాంకుతో ఒప్పందం కుదుర్చుకుందని దీని వలన కాంట్రాక్టు ఉద్యోగులకు వివిధ రకాల సదుపాయాలు ఉన్నాయని, వీటిని కాంట్రాక్టు ఉద్యోగులకు ఆయా గనుల సంక్షేమ అధికారులు వివరించాలని, కాంట్రాక్టు ఉద్యోగులకు గత వారం రోజులుగా మెడికల్ హెల్త్ క్యాంపులు ఆయా గనులలో నిర్వహించడం జరుగుతుందని, ఉద్యోగులకు సంబంధించిన గ్రాట్యుటీ , పెన్షన్ సెటిల్మెంటు త్వరగా చేయాలని, పదవి విరమణ పొందిన, మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకు సంబంధించిన అన్ని టర్మినల్ బెనిఫిట్స్ వీలైనంత త్వరగా అందించడానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ పి అరవింద రావు, డివైపిఎంలు ఎస్ రాజేశ్వరరావు, వి దేవేందర్ రెడ్డి, పాలకుర్తి రాజు, సునీల్, సీనియర్ పిఒలు పి కాంతారావు, గౌస్ పాషా, రణదీప్ గౌడ్,సంతస్,పాల్ సృజస్,బి శంకర్,అన్ని గనుల పి.ఓ.ఏ.లు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడేకార్యక్రమంలో భాగంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రం చేసిన మున్సిపల్ చైర్మన్ దంపతులు



**ఖానాపూర్ రూరల్ జూలై 12 సూర్య మేజర్ న్యూస్**

ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి పరిసరాలను పరిశుభ్రం చేసిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రజల ప్రతి ఒక్కరు వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంటి పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి పాత టైర్లు, కూలర్లు ,ప్లాస్టిక్ డబ్బాలు ,పూల కుండీలలో నిలువ ఉన్న నీటిని తొలగించి కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురి కాకుండా చూసుకోవాలని ,అలా నిల్వ ఉన్న నీటిపై అనేక రకమైన బ్యాక్టీరియా దోమలు ఏర్పడి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులకు గురికాకుండా చూసుకోవాలని అన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కాసిపేట, జులై 12, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని కొండాపూర్ సబ్ స్టేషన్లో మరమత్తుల కారణంగా మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని అసిస్టెంట్ ఇంజనీర్ స్వర్ణలత తెలిపారు. శనివారం 33/11 కెవి కొండాపూర్ సబ్ స్టేషన్లో మరమ్మతుల వలన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందనీ,విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆమె కోరారు.

## తోటి కాంట్రాక్టర్లతో ప్రాణహాని




**శ్రీరాంపూర్, జులై 12, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి కాంట్రాక్టర్ల వల్ల ప్రాణహాని ఉందని గోదావరిఖనికి ప్రాంతానికి చెందినా సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ నూనెటి సతీష్ కుమార్ యాదవ్ శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాతో పాటు గోదావరిఖని చెందిన రిజిస్టర్ సింగరేణి కంట్రాక్టర్ల మైన కుర్మ సతీష్, కొలిపాక శ్రీనివాస్ రెడ్డి లము ఆన్లైన్ టెండర్ల ద్వార నస్పూర్ లో సి .ఇ .ఆర్ క్లబు రినోవేషన్, మనోరంజన్ సముదాయం రెనోవేషన్, సి టైప్ క్వార్టర్స్ మైనర్ వర్క్స్ కి కాంట్రాక్ట్ దక్కించుకోగా శ్రీరాంపూర్ సింగరేణి కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల సంపత్, జనరల్ సెక్రటరీ రామ్ రెడ్డి, కరుణాకర్, కొల్లూరి శ్రీనివాస్, బక్క శ్రీనివాస్ , స్వామి,నాగేశ్వర్ రావు, సురేష్ సత్యనారాయణ మరి కొంత మంది కాంట్రాక్టర్లు వచ్చి తమను కాదని శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి లో కాంట్రాక్ట్ దకించుకొని పని ఎలా చేస్తారని పని జరుగుతున్న ప్రాంతాలకి వచ్చి మా వర్కర్లను కొట్టి పని చేస్తే చంపుతాం అని బెదిరించడమే కాక అక్కడ ఉన్న మెటీరియల్ ను ధ్వసం చేశారని తెలిపారు. 15 సంవత్సరాలుగా శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి పనులు చేస్తున్నామని, ఇక్కడి ఏరియా కాంట్రాక్ట్ అసోసియేషన్ వారి అనిచివేత దోరణితో విసిగి గతంలోనే అసోసియేషన్ సభ్యత్వం రద్దు చేసుకున్నామని తెలిపారు, సింగరేణి వ్యాప్తంగా ఆన్లైన్ టెండర్ ద్వార కాంట్రాక్ట్ పొందే పద్ధతి ఏ కాంట్రాక్టర్ అయినా ఉన్నదని, శ్రీరాంపూర్ ఏరియా కాంట్రాక్టర్లు మాత్రమే శ్రీరాంపూర్ లో చేసుకోవాలనే సిండికేట్ చట్ట బద్ధత ప్రత్యేకంగా లేదు అని అన్నారు. వీరి వేధింపుల వల్ల మానసిక వేదనతో మా తోటి కాంట్రాక్టర్ కొలిపాక శ్రీనివాస్ రెడ్డి గుండెపోటుతో మరణించాదని అన్నారు. శ్రీరాంపూర్ సింగరేణి కాంట్రాక్టర్ అసోసియేషన్ దౌర్జన్యాలపై సింగరేణి సీఎండీ కి ,రామగుండం సిపి కి కంప్లైంట్ కూడా ఇవ్వడం జరిగిందని స్పందించిన సీపీ స్థానిక శ్రీరాంపూర్ పోలీస్ లతో రక్షణ కల్పించిన గత రెండు నెలల క్రితం ఏరియా జీఎం ఆఫీస్ ముందు మాపై శ్రీరాంపూర్ సింగరేణి కాంట్రాక్టర్లు భౌతిక దాడులకు పాలుపడ్డారని తెలిపారు. అధికారులు ఇకనైనా వీరి ఆగడాలను అదుకట్ట వేసి మా లాంటి కాంట్రాక్టర్లకి రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో కాంట్రాక్టర్లు ఉమ శంకర్ ,మారం సమ్మయ్య ,నరేందర్, రాజీ రెడ్డి, సూపర్ వైసర్లు ఇప్ప రాయమల్లు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణ తరగతులను మహిళలు సద్వినియోగపరచుకోండి

**మందమర్రి టౌన్, జులై 12, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మూడు నెలల కాల వ్యవధితో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషన్, మగ్గం వర్క్, డిసిప కంప్యూటర్ కోర్స్, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర వృత్తి శిక్షణ తరగతులను ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు సింగరేణి ఉద్యోగి భార్య, వారి పిల్లలు, మాజీ ఉద్యోగి భార్య, వారి పిల్లలు, భూ నిర్వాసితులు, ఏరియాలోని కేకే ఓసిపి, ఆర్కెపి ఓసిపి, శ్రావణ్ పల్లి ఓసిపి ప్రాజెక్టుల చుట్టుపక్కల గల సమీప గ్రామాల మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏరియా జిఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగం సింగరేణి సేవా సమితిలో దరఖాస్తులు లభించడం జరుగుతుందని, దరఖాస్తులను జులై 13 నుండి 22 వ తారీకు వరకు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు చెరవాణిలో 7032878575, 9703279787 గల నెంబర్లలో సంప్రదించాలని పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన లక్కడి జగన్మోహన్ రెడ్డి



నిర్మల్, జులై 12, సూర్య మేజర్ న్యూస్

నిర్మల్ జిల్లా కలెక్టర్ గా ఇటీవలే బదిలీపై వచ్చిన అభిలాష అభినవ్ ను సాయి దీక్ష సేవా సమితి అధ్యక్షులు లక్కడి జగన్మోహన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సాయిబాబా చిత్రపటాన్ని అందజేశారు. తొలిసారి నిర్మల్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు గాను అభినందనలు తెలిపారు.నిర్మల్ లోని గండి రామన్న క్షేత్రంలో కొలువుదీరిన సాయిబాబా ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించి, ఆలయాన్ని దర్శించుకునేందుకు రావాలని కోరారు.

## ఉద్యోగం రాలేదని మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

పెంచికాల్పేట్,జులై 12, సూర్య మేజర్ న్యూస్

పెంచికాల్పేట్ మండలంలోని అగార్గూడ గ్రామంలో గురువారం రాత్రి సిడెం ఆకాశ్ (23) అనే యువకుడు ఉరేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డట్టు ఎస్సై కొమురయ్య తెలిపడు వివరాల ప్రకారం.. అగర్గూడా గ్రామానికి చెందిన సిడెం శంకర్ బి యశోద దంపతుల కుమారుడు ఆకాశ్ మంచిర్యాలలో డిగ్రీ చదువుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేవాడు.ఇటీవల జీడీ కానిస్టేబుల్ ఫలితాలు వెలువడటంతో జాబ్ రాలేదనే బాధతో తీవ్ర మనస్తాపం చెంది ఉరివేసుకొని మృతి చెందడంతో కుమారుడి మరణంతో కుటుంబంలో విషాదం నెలకొంది.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొమురయ్య తెలిపారు.

## బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులుగా ఆవిడపు ప్రణయ్ నియామకం

### - నియామక పత్రం అందజేసిన బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ తుమ్మ రమేష్

ఆసిఫాబాద్ ప్రతినిధి, 12 జూలై సూర్య మేజర్ న్యూస్

ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గా ఆవిడపు ప్రణయ్‌ని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ తుమ్మ రమేష్ నియమించారు ఈ సందర్భంగా కాగజనగర్ పట్టణ కేంద్రం లో బీసి సంఘం నాయకులతో కలిసి ఆవిడపు ప్రణయ్‌కి నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ తుమ్మ రమేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా యువ నాయకుడు ఆవిడపు ప్రణయ్ బీసీల సంక్షేమం కోసం పోరాడుతున్నాడు అని సామాజిక స్పృహ కలిగిన యువ నాయకుడు అని మహాత్మ జ్యోతి భా పూలె ఆలోచనా విధానంతో ఉద్యమిస్తున్న ప్రణయ్‌ని బీసీ యూత్ ప్రెసిడెంట్‌గా నియమిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆవిడపు ప్రణయ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో యూత్ జిల్లా అధ్యక్షులు గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా విద్యారంగ నిరుద్యోగ సమస్యల పై పోరాడుతూ సామాజిక సేవతో ముందుకు పోతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు గజ్జల లక్ష్మణ్, బీసీ సంఘం నాయకుడు వీరభద్రాచారి, సంతోష్, కోటేష్, సామాజిక కార్యకర్త కల్లూరు ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ జీరో బిల్లు రానివారు సద్వినియోగం చేసుకోవాలి

కాగజ్ నగర్ టౌన్,12 జూలై సూర్య మేజర్ న్యూస్

కాగజ్నగర్ డివిజన్ పరిధిలో విద్యుత్ జీరో బిల్లు రానివారు ప్రజాపాలన సేవా కేంద్రంలో తప్పులను సవరించేందుకు అవకాశం కల్పించినట్లు విద్యుత్ శాఖ కాగజ్నగర్ డివిజనల్ ఇంజనీర్ నాగరాజు శుక్రవారం ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకంలో యూఎస్సీ నెంబర్ ప్రజాపాలన దరఖాస్తులలో తప్పుగా రాసించిన వారు సవరించుకోవచ్చునని అన్నారు. అలాగే అద్దెకు ఉంటున్న వారు ఇల్లు మార్చుకుంటే వారు కూడా ఇప్పుడు ఉన్నటువంటి యూఎస్సీ నెంబర్ను మార్చుకోవచ్చని వినియోగదారులు మున్సిపల్ ఏరియాలో ఉంటే మున్సిపల్ కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రం గ్రామీణ ప్రాంతంలోని వినియోగదారులు మీ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సవరించుకోగలరని తెలిపారు.

## రైతుబంధు బెల్లు మోగదు ఫోన్ రాదు

### ... బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తలమడుగు,జులై 12, సూర్య మేజర్ న్యూస్

జూన్ రాగానే రైతుబంధు డబ్బులు ప్రతి ఫోన్లో బెల్లు టింగ్ టింగ్ అనేది ఇప్పుడు బెల్లు లేదు ఫోను లేదని ఎంఎల్ఏ అనిల్ జాదవ్ ఎద్దేవ పలికారు. మండలంలోని చర్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సవారీ బంగ్లా షెడ్డును శుక్రవారం ఎంఎల్ఏ అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు.గ్రామస్తుల కోరిక మేరకు తక్షణమే స్పందించి షెడ్డు నిర్మిణానికి నిధులు మంజూరు చేసి షెడ్డు నిర్మించినందుకు గ్రామస్తుల తరపున ప్రత్యేక



ధన్యవాదాలు తెలుపుతూ యువ నాయకులు ఎమ్మెల్యేగా ఉండి మేము కొరగానే మాకు అండగా నిలిచిన అనిల్ జాధవ్ ఎల్లప్పుడూ మాకు చేదోడువాదోడుగా ఉండాలని అన్నారు. ముందుగా హాస్సెన్ హుస్సేన్ దేవస్థనాన్ని దర్శించుకున్నారు. అనంతరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో మన ప్రభుత్వం లేకపోయినప్పటికీ ఎలాంటి సమస్య ఉన్న మీకోసం కొట్లాడుతానని నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని అన్నారు. ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు.మండలంలో ఒక్కడే తలమడుగు ఎంపీటీసీ చంటి ఉండి ప్రతి గ్రామానికి ఆయన సేవలు అందించి పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారని ఎంపీటీసీ పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి పూలమాలవేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ మరిన్ని సేవను ప్రజలకు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, పిఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కేదారేశ్వర్ రెడ్డి, యువ నాయకులు అభిరాం రెడ్డి, అబ్దుల్లా, మాజీ ఎంపీటీసీ చంటి,రమాకాంత్,గంగాధర్,సుదర్శన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, గజేందర్, రంజిత్ రెడ్డి, రాంబాయి,పల్లవి, తిరుమల గౌడ్, సురేందర్ రెడ్డి,ప్రీతం రెడ్డి,కృష్ణరెడ్డి,పొచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాగజ్నగర్ టౌన్,12 జూలై సూర్య మేజర్ న్యూస్

కాగజ్నగర్ పట్టణంలోని 33 /11 కెవి సబ్ స్టేషన్ల నెలవారి మరమ్మత్తుల నిమిత్తం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ,దీనికి విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుతున్నామని టౌన్ ఏఈ కమలాకర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

ఇచ్చోడ, జులై 12 ,సూర్య మేజర్ న్యూస్

ఇచ్చొడ మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన ముండే సుధాకర్ మాజీ సర్పంచ్ గజ్జు పాటిల్ తోడల్లుడి కుమారుడి వివాహం ఇచ్చొడ మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ వివాహ వేడుకకు బోథ్ శాసన సభ్యులు అనిల్ జాధవ్ పాల్గొనినూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకకు విచ్చేసిన ఎమ్మెల్యేకు వరుడికుటుంబ సభ్యులు శాలువతో సన్మానించారు. మండల కన్వీనర్ కృష్ణ రెడ్డి, పాండురంగ్, సాబీర్, రమేష్, కేదారేశ్వర్ రెడ్డి, తోట వెంకటేష్, అభిరాం రెడ్డి తో పాటు తదితరులు ఉన్నారు.



## నిజాయితీ గల ఉద్యోగికి సన్మానం



శ్రీరాంపూర్, జులై 12, సూర్య మేజర్ న్యూస్:

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ గారి కార్యాలయంలోని ఫైనాన్స్ విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామ్ చందర్ బంగారు గొలుసు (1.5 తుల) తేదీ 11 జులై జనరల్ మేనేజర్ కార్యాలయంలో పోగొట్టుకున్నారు. ఆ బంగారు గొలుసు పర్సనల్ విభాగంలో పనిచేస్తున్న సోప్పదండి స్వామికి దొరికగా, తను రామ్ చందర్ గొలుసు పోయిందని తెలుసుకొని శుక్రవారం వారికి అందజేశారు. సుమారు 1,50,000 విలువగల బంగారు గొలుసు దొరికినప్పటికీ సోప్పదండి స్వామి తన నిజాయితీతో తిరిగి ఇవ్వడంతో జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి, డీజీఎం పర్సనల్ పి అరవింద రావు,కార్యాలయ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించినారు.ఏరియా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ వీరిని ఆదర్శంగా తీసుకుని ఎల్లవేళలా నిజాయితీగా ఉండాలని సూచించారు. అలాగే రామచందర్ 20 గ్రాముల రెండు వెండి కాయిన్‌లను సోప్పదండి స్వామికి దజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

### - క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం

ఆసిఫాబాద్ ప్రతినిధి 12 జూలై సూర్య మేజర్ న్యూస్

జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాల జనకాపూర్ యందు జరిగిన క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సమావేశంలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రేగులరైజ్ చేయాలని ,రెగులరెట్కజ్ చేసే వరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ప్రభావాన్ని డిమాండ్ చేశారు,గత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా చేస్తున్న సమయంలో 2023 సెప్టెంబర్ 13 న సమగ్ర శిక్ష ఉద్యోగులు రెగ్యులర్ చేయాలని సమస్యలు పరిష్కరించాలని అప్పటి వరకు కనీస వేతనాలు అమలు చేయాలని వరంగల్ లో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న శిబిరాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిపిసిసి హోదాలో ప్రభుత్వం ఏర్పాటు కాగానే చాయి తాగే సమయంలో మీ సమస్యలు పరిస్కరించి మీకు రేగులరెట్కజ్ చేస్తాము అప్పటి వరకు కనీస వేతనాలు అమలు చేస్తాము అన్న మాటను నిలబెట్టుకుని బేషరతుగా రాష్ట్రంలో విద్యాశాఖ లో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని అప్పటి వరకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతున్నాము,సమస్యలు పరిష్కారం కానిచో ఆగస్టు 1 వ తేదీ నుండి కుమురంభీం జిల్లా కేంద్రం నుండి ప్రజా భవన్ వరకు పాదయాత్ర చేసి ప్రజా భవన్ ముట్టడి చేస్తామని ,సమగ్ర శిక్ష ఉద్యోగులలో వెట్టి చాకిరి శ్రమ దోపిడి చేసి 61 సంవత్సరాలు రాగానే పైసా రూపాయి ఇవ్వకుండా రిటైర్మెంట్ ప్రకటించడం,చనిపోయిన సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకోకుండ వీధి పాలు చేయడం హేయమైన చర్య.ప్రతి సంవత్సరం రీనివల్ పేరుతో బొండ్లతో సమగ్ర శిక్ష ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేస్తున్నారని ఇట్టి విధానం మార్చి ఎటువంటి ఆంక్షలు లేకుండా వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని సమస్యలు పరిష్కరించాలని క్లస్టర్ రిసోర్స్ అసోసియేషన్ కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ కోశాధికారి దుర్గం సందీప్ నాయకులు దేవేందర్ మహేశ్వర్ నగేష్ సుభాష్ శ్రీనివాస్ స్వప్న రాజమ్మ తదితరులు డిమాండ్ చేశారు.



## ఏకలవ్యుని విగ్రహ ప్రతిష్టాపన కొరకు పనులు ప్రారంభం



**లోకేశ్వరం,జూలై 12,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలోని మొట్టమొదటిసారిగా ఏకలవ్యుని విగ్రహ ప్రతిష్టాపన కొరకు లోకేశ్వరం మండలంలోని ఎరుకల సంఘం ఆధ్వర్యంలో పనులు ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం మండల అధ్యక్షుడు కుతాడి సురేష్, మిగతా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం



**భైంసా,జూలై 12,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం చుచుంద్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు,విద్యార్థులు మొక్కలను నాటి నీళ్లు పోశారు.ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్,ఉపాధ్యాయులు గణపతి, పండరి, జిలకరి రాజేశ్వర్, పద్మ, యోగిత, ఆనంద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కడెం 2వ గేటును పరిశీలించిన అధికారులు



**కడెం,జూలై12, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం ప్రాజెక్టులోని రెండవ నంబర్ మరమ్మత్తు పనులను శుక్రవారం రోజున పూర్తి చేశారు. ఈ సందర్భంగా 2వ గేట్ ను ఎస్ఈ రవీందర్ పరిశీలించి, అదికారులకు పలు సూచనలు చేశారు. వరద నీరు ఎక్కువ వచ్చినపుడు గేట్లను ఎలా ఎత్తాలి, అనంతరం గేట్ లను దింపడం, నీరు వృధాగా కాలువ పోకుండా వుండే విధంగా సూచనలు చేశారు. ఇందులో ప్రాజెక్టు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయ సహాయకురాలుగా కమలమ్మ చేసిన సేవలు మరువలేనివి - జిల్లా పౌరసంబంధాల అధికారి

**నిర్మల్ జులై 12, సూర్య మేజర్ న్యూస్**

కార్యాలయ సహాయకురాలుగా కమలమ్మ చేసిన సేవలు మరువలేనివని జిల్లా పౌరసంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్ అన్నారు. జూన్ 30, 2024న పదవీవిరమణ పొందిన సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని తన కార్యాలయంలో కమలమ్మకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శాలువ, పూలమాల, మెమొంటో లను బహూకరించి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా డిపిఆర్ఓ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా కమలమ్మ విధినిర్వహణలో సమాచార శాఖ ఉన్నతాధికారుల మన్ననలు పొందారని అన్నారు. పదవీవిరమణ శుభాకాంక్షలు తెలుపుతూ శేష జీవితం ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సందీప్, నరేష్, పుష్ప, జయలలిత, జిల్లా పంచాయితీ కార్యాలయ సిబ్బంది శోభారాణి, ప్రసన్న, కిరణ్, గంగారం, తదితరులు పాల్గొన్నారు.

## రవి చంద్ర కాలనీలో
# కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**ఆసిఫాబాద్ ప్రతినిధి 12 జూలై సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రవి చంద్ర కాలనీ లో జిల్లా యస్.పి. శ్రీనివాస్ రావు అదేశాల మేరకు, ఆసిఫాబాద్ డి.యస్.పి. సదయ్య పర్యవేక్షణలో ఆసిఫాబాద్ సి.యస్. ఇన్స్పెక్టర్ జి.సతీష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడమైనది. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా కాలనీలో ఇండ్లలలో తనిఖీలు నిర్వహించి కాలనీ వాసులతో సి.ఐ లు శ్రీనివాస్,చిట్టిబాబు మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా



సతీష్ సి.ఐ మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , గ్రామంలో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువ పత్రాలను కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు.కాలనీలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ.కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని,భద్రతా పరమైన అంశాలలో సీసీకెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాలనివారణ,ఆత్మ హత్యలు,లైంగిక వేదింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాల పై కొత్త చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ షీ టీమ్ , డయల్ 100 గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఇన్స్పెక్టర్ సతీష్,వాంకిడి సి.ఐ శ్రీనివాస్, రెబ్బెన సి.ఐ, యస్.ఐలు రాజేశ్వర్, ప్రవీణ్, సాగర్,చంద్ర శేఖర్ పోలీస్ సిబ్బంది,కాలనీ ప్రజలు హాజరైనారు.

## పాఠశాల విద్యార్థులు
## సీజనల్ వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండాలి

**భైంసా,జూలై 12,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వ వైద్యాధికారులు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు వైద్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మతిన్,కళాశాల ప్రిన్సిపల్ జబ్బర్,వైస్ ప్రిన్సిపల్ ప్రకాష్,పాఠశాల కోఆర్డినేటర్ గంధం సాయినాథ్,నర్సింగ్ ఆఫీసర్ చాతరాజు దీప్తి, ఏఎన్ఎం రమ, ఫార్మసిస్ట్ గౌతమి, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కుమారిలో మొక్కలు నాటి పంపిణీ చేసిన ఎంపీడీవో రాజు వీర్



**నేరడిగొండ, జూలై 12,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కుమారి గ్రామంలో ప్రతి ఇంటి ఇంటికి 6 మొక్కలను పంపిణీ చేశామని ఎంపీడీవో రాజ్ వీర్ తెలిపారు. అనంతరం కుమారి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో శ్రమదాన కార్యక్రమం చేశారు. పాఠశాల ఆవరణలో కలుపు మొక్కలను తొలగించాలని చెత్తాచెదారం ఉండనికుండా పరిశుభ్రంగా ఉంచాలని మాట్లాడారు, అనంతరం వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా గ్రామంలోని మురికి కాలువలలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో రాజ్ వీర్, ఎంపీ ఓ లక్ష్మణ్, ఏపీవో వసంత్ పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సల్పల వాగు ప్రాంతాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిదీ



**కాసిపేట,జులై 12, సూర్య మేజర్ న్యూస్**

సల్పల వాగు ప్రాంతాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ అన్నారు. గురువారం వాగు పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ పర్యాటకులకు ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించారు.ప్లాస్టిక్ వస్తువులను పర్యాటకులు వాగు పరిసర ప్రాంతాల్లో పడి వేయడం వలన వాటిని వన్య ప్రాణులు తినడం వలన అవి జీర్ణ సంబంధ వ్యాధులకు గురవుతాయని,వాటి ప్రాణానికే ప్రమాదమని తెలిపారు. మద్యం సేవించి ఖాళీ సీసాలు పలగొట్టడం వలన వన్యప్రాణులకు, ప్రకృతిని ఆస్వాదించడానికి వచ్చిన పర్యాటకుల కాళ్లకు గుచ్చుకోవడం లాంటి ప్రమాదాలు జరుగుతాయని,వర్షాకాలంలో పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది కావున వాగు ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ప్లాస్టిక్ వినియోగం, మద్యం సీసాలు పగలగొట్టడం లాంటివి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటికే ప్లాస్టిక్ రహిత సలపల వాగు శివారు ప్రాంతం గురించి తగిన ప్రదేశాల్లో బోర్డులు ఏర్పాటు చేయనైనదని,సల్పల వాగు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## డిపాజిట్ పేమెంట్ పై అవగాహనా సదస్సు

**జైనూర్ జులై12 సూర్య మేజర్ న్యూస్**

గాదిగుడ మండలంలోని జగదీష్, ఆర్బిఐ , డీజీమ్ ఆశ్రమ పాఠశాలకు విచ్చేసి పాఠశాలలోని ఉపాధ్యాయులతో తమ పరిధిలోని గ్రామాలలోని ప్రజలకు బ్యాంకు నందుగాలా వివిధ లోన్, డిపాజిట్ మరియు ఇతర పీఎం స్కీమ్స్ గురించి ఎలా అవగాహనా కలిగించాలో తెలియచేసారు. అలాగే ప్రజలని ఆర్థికంగా ఎలా అక్షరాస్యులు చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆర్ బి ఐ ల్పిఓ , దెబోజిత్ , బ్యాంకు మేనేజర్ మౌనిత్ రెడ్డి మరియు ఎ ల్ సి - సి సి గంగాధర్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు, గాదిగూడ బ్రాంచ్ మరియు సిస్పి పాయింట్ విజిట్ చేసారు.



### కనీస వేతనాలు చెల్లించాలని

## తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**కెరమెరి,12జూలై,సూర్య మేజర్ న్యూస్**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం పలు డిమాండ్ఈలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కుటికల ఆనందరావు మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకెపి విఓఏ, వైద్య, ఆరోగ్య రంగంతో పాటు వివిధ స్కీమ్లలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి, చట్టాలు అమలు చేయాలి. జీఓ నెం.5ని సవరించాలి. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. గ్రామ పంచాయితీ కార్మికులకు వేతనాలు పెంచాలి. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. ఆలోపు ఆంధ్రప్రదేశ్ లో చెల్లిస్తున్నట్లుగా వారితో సమానంగా వేతనాలు ఇవ్వాలి. ఈపిఎఫ్ చెల్లింపులో జాప్యం చేసిన వారికి జరిమానాలను తగ్గించడాన్ని ఉపసంహరించుకోవాలి.భవన నిర్మాణ కార్మికుల గడువు ముగిసిన వెల్ఫేర్ కార్డులను రెన్యువల్ చేయాలి. కొత్తవారిని బోర్డులో నమోదు చేయాలి.హమాలీ, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి. హిట్ & రన్ చట్టాన్ని రద్దు చేయాలి.పశుమిత్రలను కార్మికులుగా గుర్తించాలి పనికి తగ్గ పారితోషికం ఇవ్వాలి. గుర్తింపు కార్డులు ఇవ్వాలి. బీడీ కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా జీవన భృతి ఇవ్వాలి. కోస్టా చట్టాన్ని రద్దు చేయాలి. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియా వేతనాలను అమలు చేయాలి. ఆర్ టిసి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలి. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్స నందర్నీ అర్హతలను బట్టి ప్రమోషన్స్ ఇవ్వాలి. తెలంగాణ మీ-సేవా ఉద్యోగులకు జీఓ నెం.60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలి. మెడికల్-సేల్స్ రిప్రజెంటేటివ్స్కు స్టాటూటరీ వర్కింగ్ రూల్స్ని రూపొందించాలి వీటితో పాటు ఇతర డిమాండ్లను పరిష్కరించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ ఆశ వర్కర్లు వివోఏ సావిత్రి అనసూయ కవిత గుణసుందరి పద్మ రాధ ఆయు బాయ్ ఇతరులు పాల్గొన్నారు.

### ఎన్టిఏ శ్రేష్ట ప్రవేశ పరీక్షలో గురుకుల విద్యార్థి ప్రతిభ

**ముధోల్, జులై 12సూర్య మేజర్ న్యూస్**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శ్రేష్ఠ విడుదల చేసిన ఫలితాల్లో ముధోల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి సుశాంత్ మునేవార్ దేశంలోని అత్యుత్తమ పాఠశాలలో సీటు సాధించారు. కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ పిల్లలకు తొమ్మిదవ తరగతిలో ప్రవేశాలకు ఎన్టిఏ శ్రేష్ట ద్వారా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తుంది. దీని ద్వారా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ఇంటర్నేషనల్ స్కూల్స్లో విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య అందించడం ప్రభుత్వ లక్ష్యం. ఈ పరీక్షలో 1300 ర్యాంకు సాధించిన సుశాంత్ మూనేవార్ ముధోల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు అసలైన బ్రాండ్ అంబాసిడర్ అని ప్రిన్సిపల్ వేణుగోపాల రావు కొనియాడారు. సుశాంత్ తల్లిదండ్రులు రోజు కూలి చేసుకుంటూ బతికే సాధారణ రైతు కూలీలు తల్లిదండ్రుల కష్టం ఉపాధ్యాయుల అండదండలతో విద్యార్థి అత్యుత్తమ విద్యా సంస్థలో సీటు పొందడం ఎంతో గర్వకారణమన్నారు.సుశాంత్కు విజయనగరంలోని గాయత్రి మోడల్ ఇంటర్నేషనల్ స్కూల్లో పూర్తి కేంద్ర ఖర్చులతో విద్యాభ్యాసం జరగనుంది. ఈ సందర్భంగా విద్యార్థి ని ప్రిన్సిపల్,ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ వి పి వెంకటేష్, శ్రీధర్, భాస్కర్, బుచ్చి రాములు, ప్రేమ్ కుమార్ సీతారాం,రవీందర్, దినేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.



## ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

**ముధోల్,12జూలై,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం



కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీవో రాములు నాయక్ అన్నారు. శుక్రవారం ముధోల్ మండలంలోని తరోడ, ఎడ్బిడ్, ఎడ్బిడ్ తండా, చింతకుంటతో పాటు మండల కేంద్రమైన ముధోల్ లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆవరణలో మండల విద్యాధికారి మైసాజి తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ మండలంలోని సమస్త ప్రాణుల జీవన మనుగడకు చెట్లే ఆధారం అన్నారు. భవిష్యత్ తరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలంటే మనిషికో మొక్కనాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ ఫరాత్ బేగం, గ్రామపంచాయతీ ఈవో అనూష, ఏపీవో శిరీష, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ లో వనమహోత్సవం



**ముధోల్,జూలై12,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్లోని శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాలలో శుక్రవారం వన మహోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల నూతన భవన ప్రాంగణంలో పూలు, పళ్ళు ఔషధరకమైన వంద మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సామూహికంగా శ్రీ సూక్తం, నారాయణోపనిషద్ లను పారాయణం చేశారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శిరీష, గ్రామపంచాయతీ ఈవో అనూష, జిల్లా కోశాధికారి ధర్మపురి సుదర్శన్, ప్రధానాచార్యులు సారథి రాజు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### జెడ్పీటీసీ ,ఎంపీపీలను

## సన్మానించి కజ్జర్ల గ్రామస్తులు

**తలమడుగు,జూలై12,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కజ్జర్ల, చిన్న మందగూడ గ్రామలలో జెడ్పీటీసీ ఎంపీపీ పదవి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మాజీ జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, వైస్ ఎంపీపీ దివ్య మాధవ్, కజ్జర్ల ఎంపీటీసీ గోదావరి కమలాకర్, సుంకిడి వెంకన్న యాదవ్, ను శాలువాలతో గ్రామస్థులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బాబన్న, మాజీ సర్పంచ్లు విఠల్, గణేష్, పోషెట్టి, శ్రీను, కిష్ఠ రెడ్డి, జై భారత్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, స్వామి రెడ్డి, రఘువరన్ రెడ్డి, ప్రాపుల్ రెడ్డి, పూర్ణ చంద్, తిరుపతి, సంతోష్, చిన్న భూమన్న, జీవన్, దేవు రావు, వినాయక్, శ్రీనివాస్ పటేల్, రావుల నారాయణా, రాకేష్, కీపర్ గంగన్న గ్రామస్థులు తదితరులున్నారు.

### కార్యాలయ సహాయకురాలుగా

## కమలమ్మ చేసిన సేవలు మరువలేనివి

### - జిల్లా పౌరసంబంధాల అధికారి



**నిర్మల్ జులై 12, సూర్య మేజర్ న్యూస్**

కార్యాలయ సహాయకురాలుగా కమలమ్మ చేసిన సేవలు మరువలేనివని జిల్లా పౌరసంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్ అన్నారు. జూన్ 30, 2024న పదవీవిరమణ పొందిన సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని తన కార్యాలయంలో కమలమ్మకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శాలువ, పూలమాల, మెమొంటో లను బహుకరించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డిపిఆర్ఓ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా కమలమ్మ విధినిర్వహణలో సమాచార శాఖ ఉన్నతాధికారుల మన్ననలు పొందారని అన్నారు. పదవీవిరమణ శుభాకాంక్షలు తెలుపుతూ శేష జీవితం ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సందీప్, నరేష్, పుష్ప, జయలలిత, జిల్లా పంచాయితీ కార్యాలయ సిబ్బంది శోభారాణి, ప్రసన్న, కిరణ్, గంగారం, తదితరులు పాల్గొన్నారు.

### ఫ్రై డే - డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**కాగజ్ నగర్, జూలై 12, సూర్య మేజర్ న్యూస్:**

పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ఫ్రైడే - డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం కాగజ్ నగర్ పట్టణంలోని 27, 28 వార్డులు, రాజీవ్ నగర్ కాలనీలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారి కాసబోయిన సురేష్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మండల తహసిల్దార్ లతో కలిసి ఫ్రైడే - డ్రై డే కార్యక్రమంలో పాల్గొని కాలనీలోని పలు ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో భాగంగా జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామాలలో డ్రైడే కార్యక్రమాలను తప్పకుండా నిర్వహించాలని, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ప్రజలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. వర్షాకాలం అయినందున విష జ్వరాలు, అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ, వర్షపు నీరు నిలువ లేకుండా తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.

### భవన నిర్మాణానికి విరాళముల అందజేత

**ముధోల్, జులై9 ,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రములో నిర్మితమవుతున్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల నూతన భవన నిర్మాణానికి తమ వంతు సహకారంగా బాసర మండలం టాక్లి గ్రామానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులు జారి కోటే వీరవంత్ (బాసర నాగభూషణం పాఠశాల ప్రిన్సిపాల్ బాబురావు గారి తండ్రి) 11000/- రూపాయలు, ముధోల్ మండల కేంద్రంలోని గంగధరొల్ల చిన్నారెడ్డి (పూర్వ ఆచార్యులు) 10116/- రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా సంస్కృతికి నిలయాలుగా నిలుస్తున్న శిశు మందిర నిర్మాణానికి తమ వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సమితి అధ్యక్షులు రవీంద్రనాథ్ పాండే, సమితి కార్యదర్శి ధర్మపురి సుదర్శన్, పాఠశాల కార్యదర్శి కంది మానాజీ, సహా కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్, ప్రధానాచార్యులు సారథి రాజు వారికి ధన్యవాదాలు తెలియజేశారు.





సూర్య



## నకిలీ విత్తనాలు అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కాగజ్ నగర్, జూలై 12, సూర్య మేజర్ న్యూస్:**
జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం కాగజ్ నగర్ పట్టణంలోని వివిధ ఫర్టిలైజర్ షాపులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టి ఆయా దుకాణాలలో గల రిజిస్టర్లు, స్టాకు నిలువలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కొరకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా నకిలీ విత్తనాలు, నిషేధిత చెరువులను అరికట్టేందుకు జిల్లాలో సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు నకిలీ విత్తనాలు, నిషేధిత ఎరువుల మందుల విక్రయాలను జరుపకుండా ప్రభుత్వం చే గుర్తించబడిన ఎరువులు, విత్తనాలను రైతులకు అందిస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. షాపులో గల విత్తనాలు, ఎరువుల సంబంధిత పూర్తి వివరాలు, వాటి ధరలు, షాపులో గల నిల్వలు తెలిసేలా ప్రదర్శించాలని, కొనుగోలు చేసిన రైతుల వివరాలు, విత్తనాలు, ఎరువుల వివరాలను తప్పకుండా రిజిస్టర్ లో నమోదు చేయాలని, రికార్డులు, షాపులో ఉన్న నిల్వలకు ఎలాంటి తేడా ఉండకూడదని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నకిలీ విత్తనాలు, నిషేధిత ఎరువులను విక్రయించినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల నిర్మాణ పనుల

# తీరును వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ టౌన్, సూర్య మేజర్ న్యూస్**
అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపడుతున్న నిర్మాణ పనుల తీరును వర్షాలకు రహదారుల కోతకు గురైన వాటి వివరాలు



శుక్రవారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జిల్లా పాలనాధికారి రాజర్షి షా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలన అధికారి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల చేపడుతున్న నిర్మాణ పనుల తీరును మండలాల వారీగా పలు పాఠశాలల్లో వివిధ దశల్లో ఉన్న వాటి పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు .అనంతరం రహదారుల నిర్మాణాలు కట్ ఆఫ్ రోడ్స్ పై సమీక్షించి ఆర్ అండ్ బి అధికారి నర్సయ్యను చేపడుతున్న రోడ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు డ్యామేజ్ అయిన వివిధ మండలాల పరిధిలోని లో లెవెల్ బ్రిడ్జి తదితర అంశాలపై సమీక్షించి త్వరగా పనులు పూర్తి చేయాలని, నిర్మాణ పనులు చేసేటప్పుడు ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్రం ఉదారంగా సింగరేణికి

# బొగ్గు గనులను కేటాయించాలి

### - ముగిసిన రిలే నిరాహార దీక్షలు - పోరాటం కొనసాగిస్తాం - ఏఐటీయూసీ నాయకులు

**మందమర్రి టౌన్, జులై 12, సూర్య మేజర్ న్యూస్.**
సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం ఉదారంగా సింగరేణికే కేటాయించే వరకు పోరాటం ఆగదని ఏఐటీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, ఏరియా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథని సుదర్శన్ లు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో



సింగరేణిలోని అన్ని జీఎం కార్యాలయాల ఎదుట నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ముగిసాయి. చివరి రోజున ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం ఏరియా జిఎం ఏ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ, సింగరేణిని ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకునేందుకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నామని, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేసే పోరాటాలకు కార్మికులందరూ కలిసి రావాలని, కార్మిక ఐక్య పోరాటాలతోనే సింగరేణి పరిరక్షించుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. ఇంతటితో ఈ పోరాటం ఆగలేదని రానున్న రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. సింగరేణికి నూతన బొగ్గు గనులను సాధించేందుకు యూనియన్ ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి, పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి సింగరేణి బొగ్గు గనులు కేటాయించాలని, లేనిపక్షంలో మరో సకలజనుల సమ్మెకు సైతం కార్మికుల సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ఇప్పకాయల లింగయ్య, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, డి మనోహర్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గోపతి సత్యనారాయణ, బ్రాంచ్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకుడు జెట్టి మల్లయ్య, అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, మహిళ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



### బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు

# మన రక్షణ మనదే బాధ్యత

### - డిఎంఎస్ ఎన్ నాగేశ్వరరావు

**మందమర్రి టౌన్, జులై 12, సూర్య మేజర్ న్యూస్.**
బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు మన రక్షణ మన బాధ్యత అని హైదరాబాద్ రీజియన్ 2, మైనింగ్ డిఎంఎస్ ఎన్ నాగేశ్వరరావు సూచించారు. శుక్రవారం ఏరియా జిఎం ఏ మనోహర్ అధ్యక్షతన సింగరేణి వ్యాప్తంగా సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ఆవశ్యకత, అమలుపరచడం, కార్మిక సంఘాల పాత్ర అనే అంశంపై కార్పొరేట్ అంతర్గత భద్రత విభాగం ఆధ్వర్యంలో ఏరియాలోని ఎల్లందు క్లబ్లో



బెల్లంపల్లి రీజియన్ పరిధిలోని మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలా జిఎం లకు, ఏరియా రక్షణ అధికారులకు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులకు, రీజియన్ లోని అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులకు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లకు ఒక్క రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ముందుగా ప్రమాదంలో మరణించిన ఉద్యోగులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించి అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన డి ఎం ఎస్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ మనతో పాటు మన తోటి కార్మికులకు సైతం రక్షణ పై అవగాహన కల్పించాలని ఉద్దేశ్యంతో సింగరేణి వ్యాప్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. సింగరేణి కార్మికులు పని ప్రదేశాలలో సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ లను అనుసరించి, గనులు, విభాగాల వారీగా భద్రత సూత్రాలు పాటిస్తూ, విధులు నిర్వహించాలని సూచించారు. ఇందులో భాగంగా సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అవశ్యకత, దాన్ని అమలుపరచడంలో ట్రేడ్ యూనియన్ పాత్ర అనే అంశంపై కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ సేఫ్టీ జిఎం కే గురువయ్య, శ్రీరాంపూర్ ఏరియా జిఎం సంజీవ్ రెడ్డి, బెల్లంపల్లి ఏరియా జిఎం రవిప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు బి మొగిలి, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా, మందమర్రి ఏరియా సిఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, శ్రీరాంపూర్ ఏరియా సిఎంఓఏఐ అధ్యక్షుడు ఎంవివిఎన్ చంద్రశేఖర్, బెల్లంపల్లి ఏరియా సిఎంఓఏఐ అధ్యక్షుడు మధుసూదన్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘుకుమార్, ఆర్జి 2 రీజియన్ సేఫ్టీ జిఎం కేహెచ్ఎన్ గుప్తా, ఏరియా రక్షణ అధికారి రవీందర్, ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, అన్ని ఏరియాల రక్షణ అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు, అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తాం

### - ఎంపీ నిధులతో మరింత అభివృద్ధి

### - ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్

**మందమర్రి టౌన్, జులై 12, సూర్య మేజర్ న్యూస్.**
అభివృద్దే లక్ష్యంగా, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ కుటుంబం నియోజకవర్గ ప్రజల కొరకు నిరంతరం పని చేస్తామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి లు తెలిపారు. శుక్రవారం మందమర్రి పట్టణంలో 22.90 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిని వారు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే మా ధ్యేయమని అన్నారు. ప్రజల సౌకర్యాలను మెరుగు పరుస్తూ, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అందుకు అవసరమైన ఎంపీ నిధులను కేటాయిస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభం కావడంతో పట్టణ ప్రజల బాధలు తీరుతాయని, త్వరలోనే క్యాతనపల్లి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు సైతం పూర్తి చేసి, దానిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానన్నారు. నియోజక వర్గ ప్రజలకు రుణపడి ఉంటానని, తాత తండ్రి బాటలో పయనిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సహకారంతో ఎంపీ నిధులను తీసుకువచ్చి, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభించడం సంతోషంగా ఉందని, బ్రిడ్జిపై సెంట్రల్ లైటింగ్ పనులు ఎలక్షన్ కోడ్ తో టెండర్ పనులు నిలిచి ఆలస్యం అయిందని, త్వరలోనే లైటింగ్ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి కొరకు రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయించామని, త్వరలోనే మరో నాలుగు కోట్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలోని వార్డులలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి 78 లక్షల నిధులు కేటాయించామన్నారు. ఇంటర్ కనెక్టివిటీ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి సమస్యలు ఏడాదిలోపు తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.